క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం అర్బన్: ధర్మవరం నియోజకవర్గంలోని పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అందించారు. స్థానిక ఎమ్మెల్యే నివాసంలో సోమవారం ఏడుగురు బాధితులకు రూ.14.5 లక్షలు విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. బాధితులు ఎమ్మెల్యే కేతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

వాటర్ డిస్పెన్సరీ వితరణ



వాటర్ డిస్పెన్సరీని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి

ధర్మవరం అర్బన్: రాజేంద్రనగర్‌లో ఉన్న నిరాశ్రయుల వసతి కేంద్రానికి మెప్మా ఆధ్వర్యంలో అందించిన వాటర్ డిస్పెన్సరీని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, మెప్మా మిషన్ డైరెక్టర్ విజయలక్ష్మి సోమవారం ప్రారంభించారు. నిరాశ్రయులకు వేసవిలో వాటర్ డిస్పెన్సరీ ఉపయోగపడుతుందన్నారు. అనంతరం వైద్యురాలు సాయి చంద్రిక ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు అందించారు. కార్యక్రమంలో క్రాంతి సొసైటీ కో–ఆర్డినేటర్ రామిరెడ్డి, టీపీఆర్‌ఓ సుబ్బరాయుడు, కౌన్సిలర్ బాలం ఓబులమ్మ, మెప్మా టీఎంసీ వెంకటేష్, ఆర్పీలు సరోజ, శారద తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఏరువాక ప్రధాన శాస్త్రవేత్త



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఏరువాక ప్రధాన శాస్త్రవేత్త జాన్సన్

పుట్టపర్తి అర్బన్: కలెక్టర్ అరుణ్‌బాబును జిల్లా ఏరువాక ప్రధాన శాస్త్రవేత్త , కోఆర్డినేటర్ డాక్టర్ జాన్సన్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం గ్రీవెన్స్‌లో ఉన్న కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈయన వైఎస్సార్ కడప జిల్లా ఏరువాక కేంద్రం నుంచి ఇటీవల జిల్లాకు బదిలీపై వచ్చారు. రబీ పంటలపై అధికారులతో కలిసి పలు విషయాలను చర్చించారు.

గుర్తింపు కార్డుల పంపిణీ



గుర్తింపు కార్డుల పంపిణీలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పుట్టపర్తి టౌన్: పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీఎస్ కేశవరెడ్డి, ఉమ్మడి జిల్లాల నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు నాయిబ్రాహ్మణులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కట్టుబడి ఉన్నారని, వారి సంక్షేమం కోసం కార్పొరేషన్లు ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు మంజూరు చేశారన్నారు. జిల్లా వ్యాప్తంగా 580 గుర్తింపు కార్డులు మంజూరు చేశారని, పుట్టపర్తి నియోజవర్గంలో 132 మంది వాయిద్య కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ, గురుప్రసాద్, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాసులు, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



జ్ఞాపికలతో డాక్టర్లు

కదిరి టౌన్: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కదిరి బ్రాంచ్ ఆధ్వర్యంలో తాలూకా పరిధిలోని డాక్టర్లకు స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ డాక్టర్లు శంకరయ్య, మధుసూదన్, నాగరాజు, శ్రీనివాసులు, ప్రసాద్ హాజరై మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయన్నారు. అనంతరం పోటీలు నిర్వహించారు. షటిల్ డబుల్ విభాగంలో విన్నర్‌గా డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ మదన్‌కుమార్, రన్నర్‌గా డాక్టర్ రమేష్‌నాయక్, భానుప్రకాష్ నాయక్ నిలిచారు. సింగిల్స్‌లో విన్నర్‌గా డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, రన్నర్‌గా డాక్టర్ మదన్‌కుమార్ నిలిచారు. క్రికెట్‌లో డాక్టర్ మదన్ యువసేన టీం డాక్టర్ మోహన్‌నాయక్ యువసేనపై టీంపై గెలిచింది. గెలిచిన వారికి జ్ఞాపికలు, కప్పులు అందజేశారు. కార్యక్రమంలో ఐఎంఏ ప్రసిడెంట్ డాక్టర్ సీవీ మదన్‌కుమార్, సెక్రటరి డాక్టర్ హేస్సేన్, ట్రెజరరి డాక్టర్ విద్యాసాగర్, కదిరి తాలూకా పరిధిలోని డాక్టర్లు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమ పాలన



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

• 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే దుద్దుకుంట

నల్లమాడ: రాష్ట్రంలో సంక్షేమ పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. నల్లమాడ మూడో సచివాలయం పరిధిలోని కుటాలపల్లి తండా, కుటాలపల్లిలో సోమవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి గడప గడపకూ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ప్రజలు తన దృష్టికి తెచ్చిన సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే చర్యలు తీసుకున్నారు.

హామీలు నెరవేర్చిన ఘనత జగనన్నదే..

ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే వందశాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తెలిపారు. నవరత్న పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి ఇంచుమించు రూ.10 లక్షలు లబ్ధి చేకూరిందన్నారు.

బాబు మాటలు నమ్మొద్దు

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బాబు అండ్ కో చెప్పే అబద్ధపు మాటలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ప్రజలకు సూచించారు. 600 హామీలిచ్చిన చంద్రబాబు ఏ ఒక్కటీ నెరవేర్చకుండా అన్ని వర్గాల ప్రజలను నిలువునా మోసం చేశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఓటమి భయంతో పొత్తుల కోసం చంద్రబాబు పాకులాడుతున్నారని దుయ్యబట్టారు. సుపరిపాలన కోసం ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌ని మరోసారి ఆశీర్వదించాలన్నారు.

ఘన స్వాగతం

కుటాలపల్లి, కుటాలపల్లి తాండాలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి ఘనస్వాగతం లభించింది. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ ఎమ్మెల్యేపై పూల వర్షం కురిపించారు. మహిళలు హారతులు పట్టి, తిలకం దిద్ది స్వాగతం పలికారు. వైఎస్సార్‌సీపీ మండల పరిశీలకులు నాగమల్లారెడ్డి, ఎంపీటీసీ శివారెడ్డి, నాయకులు దుద్దుకుంట వెంకటరెడ్డి, జీ.చంద్రహాసరెడ్డి, రంగారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, డీలర్ మాధవరెడ్డి, కేశవరెడ్డి, గంగిరెడ్డి, డీ. పెద్ద శ్రీనివాసరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, పక్కీరునాయక్, మహేష్ నాయక్, పీరునాయక్, శీనానాయక్ పాల్గొన్నారు.

కొత్తచెరువు: మండల పరిధిలోని పోతులకుంట, లోచర్ల, కొడపగానిపల్లి గ్రామాల్లో ప్రభుత్వం నిర్మించిన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లీనిక్‌ను ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. అర్హతే ప్రామాణికంగా అందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ అని తెలిపారు. ప్రజలకు మరింత మంచి జరగాలంటే వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ రమణారెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు రెడ్డెప్పరెడ్డి, కొడపగానిపల్లి రఘునాథరెడ్డి, సర్పంచ్‌లు మమత, అలివేలమ్మ, రూప్లానాయక్, నారాయణస్వామి, ఎంపీటీసీ సభ్యులు కృష్ణారెడ్డి, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



లోచర్ల గ్రామంలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు

వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టండి



పర్వతదేవరపల్లిలో పథకాలను వివరిస్తున్న తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి



వెల్దుర్తిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చెన్నేకొత్తపల్లి: ప్రస్తుతం అందుతున్న అనేక సంక్షేమ పథకాలు అలాగే కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని వెల్దుర్తి గ్రామంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ నర్సిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఇంటింటికీ తిరుగుతూ పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ ఎం.గోవిందరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు డోలా రామచంద్రారెడ్డి, సర్పంచ్ జీవితా కేశవరెడ్డి, బసినేపల్లి, మేడాపురం సర్పంచులు చెన్నారెడ్డి రామాంజనేయులు, ఉప సర్పంచ్ ఆదినారాయణ, నాయకులు కేశవరెడ్డి, రామకృష్ణారెడ్డి, మధుసూదనరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, గంగిరెడ్డి, వన్నూర్‌రెడ్డి, ఎస్టీడీ శ్రీనివాసరెడ్డి, మాడెం ప్రకాష్‌రెడ్డి, ఓబుశేసు, పక్కీరప్ప, నారాయణ స్వామి, కొండారెడ్డి, కిష్ట, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కనగానపల్లి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని పార్టీ నియోజకవర్గ నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పర్వతదేవరపల్లి, మామిళ్లపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో మాట్లాడారు. సంక్షేమ పథకాలు నిరంతరంగా కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, అగ్రీ బోర్డు చైర్మన్ వెంకటరాముడు, డైరెక్టర్ ప్రభాకర్, వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, ఎంపీటీసీ క్రిష్ణారెడ్డి, మండల నాయకులు భాస్కరరెడ్డి, ఆలమూరప్ప, రమణారెడ్డి, అంకె అశోక్, పెద్దిరెడ్డి, యలకుంట్ల అమర, మాధవరెడ్డి, నారాయణస్వామి పాల్గొన్నారు.

సీఎం జగన్‌కే మా మద్దతు



ప్రభుత్వ ఖాజీలకు గుర్తింపు కార్డులను అందజేస్తున్న సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్

కదిరి అర్బన్: తమ సంక్షేమానికి పాటు పడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు ఉంటుందని నియోజకవర్గంలోని ప్రభుత్వ ఖాజీలు అన్నారు. సోమవారం ప్రభుత్వ ఖాజీల సంఘం జిల్లా అధ్యక్షుడు, కదిరి ప్రభుత్వ ఖ్వాజీ రఫిక్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మగ్బూల్ అహ్మద్ ప్రభుత్వ ఖ్వాజీలకు ముఖ్యమంత్రి మంజూరు చేసిన గుర్తింపు కార్డులు, ఖ్వాజీల పదవీకాలం పదేళ్లకు పెంచిన జీఓ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఖ్వాజీలు మాట్లాడుతూ తమ సంక్షేమానికి పాటు పడుతున్న ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి, డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, సమన్వయకర్త బీఎస్ మగ్బూల్ అహ్మద్‌కు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రికి తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఖ్వాజీలు పఠాన్ అబ్బాస్, సయ్యద్ నూర్‌రెహ్మాన్, అమీర్‌ఖాన్, బషీర్, బాబ్జాన్, అల్లాబకష్, ఖాజావలి పాల్గొన్నారు.

సమన్వయంతో మండలాభివృద్ధి

ముదిగుబ్బ: అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి చేసుకుందామని ఎంపీపీ ఆదినారాయణ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. వేసవి కాలం కావడంతో గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. మరమ్మతులకు గురైన మోటర్లకు త్వరితగతిన మరమ్మతులు చేయించి తాగునీటిని అందించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగేశాచలరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి, జెడ్పీటీసీ తిరుమలబాయి, మండల కన్వీనర్ సీవీ నారాయణరెడ్డి, కోఆప్షన్ మెంబర్ బాలముని, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ ఆదినారాయణ

శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు

తాడిమర్రి: మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం ఎస్‌ఐ నాగస్వామి ఆధ్వర్యంలో పోలీసుస్టేషన్ సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ పోలీసులు గ్రామంలోని ప్రధాన రహదారితో పాటు ఓసీ కాలనీ, బీసీ కాలనీ, ఎస్సీ కాలనీల్లో ఆధునిక ఆయుధాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరగడానికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఘర్షణలకు పాల్పడి శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐలు సూర్యనాయణరాజు, వన్నప్ప, హెడ్ కానిస్టేబుళ్లు చంద్రశేఖరెడ్డి, సత్యనారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

గాండ్లపెంట: మండలంలోని కటారుపల్లి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్‌ఓ దుర్గ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. అనాథ పిల్లలు, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలు, వలస కార్మికుల పిల్లలు అర్హులన్నారు. ఏప్రిల్ 11వ తేదీ వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

సంక్షిప్త సమాచారం

రేపు ఎన్నికల ప్రచారం

నల్లచెరువు: మండలంలోని బాలేపల్లి తండా, పి.కొత్తపల్లి గ్రామాల్లో బుధవారం కదిరి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు సోమవారం మండల వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. బుధవారం ఉదయం 7 గంటలకు బాలేపల్లి ఎగువ తండా నుంచి ప్రారంభమయ్యే ప్రచార కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు గృహసారథులు, వలంటీర్లు హాజరు కావాలన్నారు.

యువతి మిస్సింగ్.. కేసు నమోదు

కదిరి అర్బన్: వారం రోజుల నుంచి కూతురు కనిపించడం లేదని సోమవారం రూరల్ అప్‌గ్రేడ్ పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని సున్నపుగుట్టతండాకు చెందిన లక్ష్మీదేవి అనే మహిళ ఫిర్యాదు చేశారు. ఈ నెల 3 నుంచి కూతురు కనిపించడం లేదని తనకు అదే గ్రామానికి చెందిన హరీష్ అనే యువకుడిపై అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సీఐ మోహన్ తెలిపారు.

పెద్దమ్మ, బయ్యప్ప దేవాలయాలకు టీటీడీ సహకారం

రామగిరి: మండలంలోని ఆర్.కొత్తపల్లి గ్రామంలోని పెద్దమ్మతల్లి, బయ్యప్పస్వామి ఆలయాలకు టీటీడీ సహకారం అందించనుంది. బయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి రూ. 50 లక్షలు, పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి రూ.25 లక్షల మంజూరుకు సంబంధించిన ప్రొసీడింగ్స్ అందినట్లు సర్పంచ్ మీనుగ నాగరాజు తెలిపారు. త్వరలోనే నిధులు మంజూరు అవుతాయని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణాలకు సహకారం అందించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అగ్రిబోర్డ్ మండల చైర్మన్ నరసింహారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం



ఉపాధ్యాయినులను సత్కరిస్తున్న దృశ్యం

తనకల్లు/ఓడీచెరువు/చెన్నేకొత్తపల్లి/బత్తలపల్లి: మహిళలు అన్ని రంగాల్లోనూ పురుషులకు సమానంగా రాణిస్తుండడం అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. సోమవారం తనకల్లు, ఓడీచెరువు, చెన్నేకొత్తపల్లి, బత్తలపల్లిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. తనకల్లులో ఉపాధ్యాయురాళ్లను సత్కరించారు. ఓడీచెరువులో గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. బత్తలపల్లిలో ఝాన్సీలక్ష్మీ ఆర్గనైజేషన్ సభ్యులు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. చెన్నేకొత్తపల్లిలో టింబక్ట్ కలెక్టివ్ సంస్థ ఆధ్వర్యంలో చింతవనంలో ఉన్న సంస్థ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. సంస్థ వ్యవస్థాపకురాలు మేరీవటమట్టం, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. మహిళలపై దాడులను అరికట్టాలని తీర్మానించారు.

పౌష్టికాహార కిట్ల పంపిణీ

ఎన్పీకుంట: మండలంలోని టీబీ వ్యాధిగ్రస్తులకు పవర్ గ్రిడ్ సంస్థ ఆధ్వర్యంలో పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సోమవారం టీబీ సూపర్‌వైజర్ అక్కయ్య సమక్షంలో పవర్‌గ్రిడ్ సంస్థ అధికారుల ఆధ్వర్యంలో మండలంలోని 18 మంది టీబీ వ్యాధిగ్రస్తులకు పవర్‌గ్రిడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద న్యూట్రీషన్ కిట్స్ అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పవర్‌గ్రిడ్ ద్వారా న్యూట్రీషన్ కిట్స్‌లో ఒక్కొక్కరికి మూడు కిలోల రాగిపిండి, ఒకటిన్నర కిలోల కందిబేడలు, ఒక కిలో శనగ విత్తనాలు, 250 గ్రాముల నూనె పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో పవర్‌గ్రిడ్ డీజీఎం చంద్రశేఖర్, మండల వైద్యాధికారులు ఆనంద్‌వర్ధన్, ఆసియా తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉత్సవాలు

పుట్టపర్తిటౌన్: పుట్టపర్తి పట్టణ పరిధి పెద్ద కమ్మవారిపల్లి సమీపంలోని చింతతోపులో మంగళవారం నుంచి 14 వరకూ చెన్నకేశవ, పోతులప్ప, బంగారు లింగమయ్య స్వాముల ఆలయాల్లో ఉత్సవాలు నిర్వహించనున్నారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు ఎలువగంప ఉత్సవం, 13న ఉదయం 8 గంటలకు దాసంగాల మడుగు ఉత్సవం, రాత్రికి ఉచిత నాటక ప్రదర్శన ఉంటుంది. అలాగే 14న ఉదయం 7 గంటలకు జ్యోతులు, బోనాల ఊరేగింపు నిర్వహిస్తారు. పోతలప్ప, చెన్నకేశవస్వామి ఉత్సవ విగ్రహాలకు పూజలు చేస్తారు. మూడు దశాబ్దాలుగా జరుగుతున్న ఈ ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు. రెండు రోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఆటోనగర్ నిర్మించాలి

కదిరి టౌన్: పట్టణంలో ఆటోనగర్ నిర్మించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కదిరి ఆటో ఇంజినీరింగ్ వర్కర్స్, ట్రేడ్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో నానాదర్గా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.యూనియన్ నాయకులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఆటోనగర్ కావాలని విన్నవించినా ఎవరూ పట్టించుకోలేదన్నారు. తహసీల్దార్ పుల్లారెడ్డికి వినతిపత్రం అందజేశారు. యూనియన్ అధ్యక్షుడు మహబూబ్ బాషా, ఉపాధ్యక్షులు ఇర్ఫాన్, బాబా ఫక్రోద్దీన్, సెక్రటరీలు షమీ, సాధిక్, బాబ్జాన్ పాల్గొన్నారు.

అయ్యప్పకు ఉత్తమ సామాజిక సేవారత్న అవార్డు

రామగిరి: మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన బూసా అయ్యప్ప ఉత్తమ సామాజిక సేవారత్న అవార్డు అందుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 10వ తేదీన విజయవాడలో జరిగిన కార్యక్రమంలో అవార్డు స్వీకరించారు.

అయోడిన్ ఉప్పునే వాడాలి

ధర్మవరం రూరల్: శుద్ధి చేసిన అయోడిన్ ఉప్పునే వాడాలని డాక్టర్లు పుష్పలత, దిలీప్ కుమార్ విద్యార్థులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని గొట్లూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నేషనల్ అయోడిన్ డిజార్డర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దాం



కదిరిలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న సమన్వయకర్త మక్బూల్ అహ్మద్

కదిరి టౌన్: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో ప్రజారంజకపాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ అన్నారు. సోమవారం పట్టణంలోని 27వ వార్డు కౌన్సిలర్ ఉట్టి గౌతమి ఓంప్రకాష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కౌన్సిలర్ ఆధ్వర్యంలో వార్డు ప్రజలు మక్బూల్ అహ్మద్‌ను పూలమాలలతోను ఘనంగా స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వలంటీర్ల ద్వారా ఇంటిముంగిటికే అందజేస్తున్నారరు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ఎంతమందితో పొత్తులు పెట్టుకున్న చంద్రబాబును నమ్మే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షులు జిలాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పరికి సాధిక్‌బాషా, సాదత్ అలీఖాన్, మురళి, జగన్, వేమల ఫయాజ్, ఆలయ చైర్మన్ గోపాలక్రిష్ణ, నాయకులు పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం

గాండ్లపెంట: వచ్చే ఎన్నిలకల్లో 'ఫ్యాన్' గుర్తుకు ఓటు వేసి రెండో సారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసుకుందామని కదిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డీఎస్ మక్బూల్ అహ్మద్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని గంగమ్మ ఆలయం నుంచి ప్రారంభమైన గడప గడపకూ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి కదిరిలో ముచ్చటగా మూడవ సారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దామన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పార్టీలు,కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. కార్యక్రమంలో కదిరి వైఎస్సార్‌సీపీ నాయకులతో పాటు సర్పంచ్ రహంతుల్లా, ఎంపీపీ తాతం జగన్మోహన్, మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, జెడ్పీ మాజీ సభ్యుడు భాస్కర్‌రెడ్డి, బీసీ కన్వీనర్ జక్కల నరసింహాగౌడ్, జేసీఎస్ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు రవీంద్రనాయక్, ఆర్బీకే చైర్మన్ శంకర్‌నాయుడు, పురుషోత్తంరెడ్డి, ఇక్బాల్, సికిందర్, యూనుస్, ఆసిఫ్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.



గాండ్లపెంటలో ప్రచారం చేస్తున్న సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్

వైఎస్సార్‌సీపీ నాయకుడి దాతృత్వం



న్యామద్దెలలో ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేస్తున్న రామకృష్ణారెడ్డి

చెన్నేకొత్తపల్లి: మండల పరిధిలోని న్యామద్దెల గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు రామకృష్ణారెడ్డి దేవాలయాలకు, మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసి, దాతృత్వాన్ని చాటుకున్నారు. సోమవారం న్యామద్దెలలో లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో త్వరలో జరగనున్న ఉత్సవాలకు రూ.1,00,016 అందజేశారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్న కృష్ణమందిరానికి రూ.50,016, రాజుల దేవాలయానికి రూ.50,016, పంచాయతీ పరిధిలోని చిన్నంపేటలోని పెద్దమ్మ స్వామి దేవాలయానికి రూ.50 వేలు, చెన్నేకొత్తపల్లిలోని కొల్లాపురమ్మ దేవి ఆలయానికి రూ.40 వేలు అందజేశారు. అలాగే యర్రంపల్లిలోని ఆంజనేయ స్వామి దేవాలయానికి రూ.10 వేల నగదును ఆలయాల కమిటీ సభ్యులకు అందజేశారు. ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పలు బాధిత కుటుంబ సభ్యులు కుణుతూరు లక్ష్మీదేవి, పార్నపల్లి మారుతి, చాకలి ఆనంద్, తలారి సుబ్బరాయుడు, గ్యాంగి రామాంజినమ్మ, మునిమడుగు సూర్యనారాయణ, గార్లదిన్నె ఆదెమ్మ, ఏచూరి వెంకటేశ్వర్లు, సరోజమ్మ కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశాలతో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రామకృష్ణారెడ్డి తెలిపారు.